1St Year Happy Work Anniversary.


షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 82 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 27 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE :82 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Friday 27 March 2026 PAGES : 8 PRICE : 3/-

## పశ్చిమాసియా ఘర్షణల వేళ.. రష్యా నుంచి ఇరాన్‌కు డ్రోన్లు..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 26)

అమెరికా–ఇజ్రాయెల్‌తో యుద్ధం చేస్తోన్న ఇరాన్‌కు రష్యా నుంచి సహాయం అందుతున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి పుతిన్ ప్రభుత్వం దశలవారీగా డ్రోన్లను డెలివరీ చేస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెలాఖరుకు ఆ రవాణా పూర్తికానుందని వెల్లడించాయి. డ్రోన్లతో పాటు ఆహారం, ఔషధాలను కూడా పంపిస్తోందని రాసుకొచ్చాయి. “ ఇరాన్ అభివృద్ధి చేసిన డ్రోన్లను రష్యా తయారుచేస్తోంది. వాటిని ఉక్రెయిన్ యుద్ధంలో ఉపయోగిస్తోంది. ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ షిప్‌మెంట్లు చేస్తోంది” అని పశ్చిమదేశాల నిఘా సమాచారాన్ని ఉటంకించాయి.అమెరికా యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు, సైనిక స్థావరాల గురించి ఇరాన్‌కు రష్యా ‘రియల్ టైమ్ ఇంటెలిజెన్స్’ సహకారం అందిస్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆ సమాచారాన్ని ఇరాన్‌కు రష్యా చేరవేస్తోందని వాటి సారాంశం. ఇక తాజా కథనాలపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి స్పందించారు. “ప్రస్తుతం చాలా నకిలీ వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఒకటి మాత్రం వాస్తవం. ▶మిగతా 2లో


## ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ... పొంగిపోతున్న బీజేపీ నేతలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 26)



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ ‘మార్నింగ్ కన్సల్ట్’ నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. ఈ విషయంపై ఉత్తరప్రదేశ్ ▶మిగతా 2లో

## మార్కాపురం ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 26)

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ఏపీ క్యాబినెట్‌లో చర్చ జరిగింది. మృతులకు మంత్రివర్గం సంతాపం తెలిపింది. బాధిత కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

# మార్కాపురం జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం..

## 14 మంది సజీవ దహనం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం,మార్చి 26)

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహన మయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాల య్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం ఉదయం 6–6.30 గంటల మధ్య ఈ ఘోరం జరిగింది.




## చంద్రబాబు పక్కా ప్రణాళికతో ఉన్నారు కుప్పంలో నారా భువనేశ్వరి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 26)

రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో కుప్పం నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికోసం ఒక సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. తన నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మూడో రోజైన గురువారం ఆమె పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శాంతిపురం మండలంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం, రామకుప్పంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత శాంతిపురంలోని నివాసంలో స్థానిక టీడీపీ నేతలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబాన్ని, ఇతర అనారోగ్య సమస్యలతో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రామకుప్పంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంతో ఆమె వారితో కలిసి కిలోమీటరు దూరం నడిచారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. “సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు” అనే నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన మహనీయుడని కొనియాడారు. దేశంలోనే మొదటిసారి మహిళలకు ▶మిగతా 2లో

## రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం: అయ్యన్నపాత్రుడు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 26)

అమరావతి రాజధాని విషయంలో ఐదేళ్లుగా సాగుతున్న అస్పష్టతకు, రాజకీయ వివాదాలకు శాశ్వతంగా ముగింపు పలికే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ రాజధాని అమరావతి మాత్రమే అని అసెంబ్లీలో తీర్మానం చేయడమే కాకుండా, దీనికి కేంద్ర చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు మార్చి 28న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ▶మిగతా 2లో

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 26)



మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, జనార్దన్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాదం తీరుపై ప్రాథమిక సమాచారాన్ని సీఎంకు జిల్లా కలెక్టర్, ఎస్పీ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ఉన్నారని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు. వారిలో 13 మంది మృతిచెందగా.. 22 మంది గాయపడినట్లు వివరించారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రమాదానికి గురైన హరికృష్ణ ట్రావెల్స్ బస్సు తెలంగాణలో జగిత్యాల నుంచి వస్తున్నట్లు చెప్పారు. బస్సు డ్రైవర్‌ను విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయినట్లు చెప్పారని సీఎంకు అధికారులు తెలిపారు. క్షతగాత్రులకు ▶మిగతా 2లో

## అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది చంద్రబాబు ఆడుతున్న డ్రామా: సజ్జల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 26)

ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండటాన్ని వైసీపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ పరిణామాలపై ఆ పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం అనేది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ఆడుతున్న ‘డ్రామా’ అని ఆయన అభివర్ణించారు.



కేవలం అసెంబ్లీని మాత్రమే ఎందుకు సమావేశపరుస్తున్నారని, మండలిని ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. రాజధానిని ఒక ‘శాశ్వత కామధేనువు’గా మార్చుకుని చంద్రబాబు అక్కడ అవినీతి యజ్ఞం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో టెండర్లు ఖరారైన పనులకు మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడం, డిజైన్ల పేరుతో రూ. 400 కోట్లు ఖర్చు చేయడం వెనుక ▶మిగతా 2లో

## వదంతులు నమ్మొద్దు.. రాష్ట్రంలో ఎల్పీజీ కొరత లేదు: నాదెండ్ల

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 26)




ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మారేవారిని ప్రోత్సహిస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దీపం పథకానికి ఇచ్చే సబ్సిడీని కూడా వర్తింపజేస్తామన్నారు. రాబోయే రోజుల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్పీజీ కొరత అంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ▶మిగతా 2లో

## వడ్డెర్లకు మైనింగ్ లీజులు... మరో యువగళం హామీ నెరవేర్చిన లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 26)



రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. వారి కులవృత్తిని ప్రోత్సహించి, ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో వడ్డెర కో–ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలని నేడు ఏపీ క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయించింది. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.గతంలో లోకేశ్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పలుచోట్ల వడ్డెర సామాజికవర్గానికి చెందిన సోదరులు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కులవృత్తి అయిన రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకుని జీవించేందుకు ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తమకు జీవనోపాధి లభిస్తుందని విన్నవించారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారు.

## పశ్చిమాసియా ఘర్షణల వేళ.. రష్యా నుంచి ఇరాన్‌కు డ్రోన్లు..

ఇరాన్ నాయకత్వంతో మా సంప్రదింపులు కొనసాగిస్తున్నాం" అని స్పష్టం చేశారు.

**ఇరాన్‌లోని రష్యా ఉద్యోగులు వెనక్కి..**

ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుంచి తన ఉద్యోగులను రష్యా వెనక్కి రప్పించింది. మంగళవారం ఈ ప్లాంట్‌పై క్షిపణి పడిన నేపథ్యంలో 163 మంది సిబ్బందిని అక్కడినుంచి తరలించింది. ఈ ప్లాంట్‌ను నిర్మించింది రష్యానే. మిగతా యూనిట్ల నిర్మాణం కోసం అక్కడ కొందరు సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి అక్కడ కార్యకలాపాలను నిలిపివేసింది.

## ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ... పొంగిపోతున్న బీజేపీ నేతలు

ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ, "ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఉత్తమ నేత. ఇప్పుడు ప్రధానిగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. కేవలం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆయన జీవితాంతం చేసిన సేవ వల్లే ఈ గుర్తింపు లభించింది" అని అన్నారు.యూపీ మంత్రి డానిష్ ఆజాద్ అన్సారీ మాట్లాడుతూ, "మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. ప్రపంచ పురోగతిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నిరూపించాం. ఆయన నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలతో మన సంబంధాలు బలపడ్డాయి" అని వివరించారు. ఇదే అభిప్రాయాన్ని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ కూడా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ నాయకుడని, ఆయన పనితీరు దేశానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు ప్రధాని మోదీకి దేశం తరపున అభినందనలు తెలిపారు.

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి మెరుగైన వైద్యంతో పాటు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**తెలంగాణ సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**

బస్సు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని

మొదటి పేజీ తరువాయి

ఆకాంక్షించారు. ఈ ఘటనపై ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. బస్సు జగిత్యాల నుంచి బయల్దేరిన నేపథ్యంలో ప్రయాణికుల వివరాలు తెలుసుకోవాలన్నారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో తెలంగాణ సీఎస్ మాట్లాడారు.

## చంద్రబాబు పక్కా ప్రణాళికతో ఉన్నారు: కుప్పంలో నారా భువనేశ్వరి

ఆస్తిలో సమాన హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, సంజీవని ఆరోగ్య పథకం వంటి హామీలను అమలు చేస్తున్నారని వివరించారు. హంద్రీనీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని, పరిశ్రమల రాకతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది చంద్రబాబు ఆడుతున్న డ్రామా: సజ్జల

పెద్ద గూడుపుఠాణి ఉందని ఆరోపించారు. జగన్ గారు ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని, అందుకే అధికారంలోకి రాకముందే అక్కడ ఇల్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. తాము ప్రశ్నిస్తోంది కేవలం అక్కడ జరుగుతున్న దోపిడీ, పారదర్శకత లేని పనుల గురించేనని అన్నారు.రాజధాని కనెక్టివిటీ కోసం వెస్ట్ బైపాస్ వంటి పనులను వైసీపీ హయాంలోనే పూర్తి చేశామని, కానీ ఇప్పుడు చంద్రబాబు కేవలం అప్పులు తెచ్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో కమీషన్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా, కేవలం తన సొంత ఇంటి నిర్మాణాన్ని మాత్రమే జోరుగా సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి పేరుతో రాష్ట్ర భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నారని, ప్రజల సొమ్మును పీల్చి పిప్పి చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

## వదంతులు నమ్మొద్దు.. రాష్ట్రంలో ఎల్పీజీ కొరత లేదు: నాదెండ్ల

వదంతులను నమ్మొద్దని చెప్పారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, కొరత ఉందంటూ వచ్చిన వదంతులను నమ్మి ముందస్తుగా బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 వేల అంగన్వాడీ కేంద్రాలకు గానూ 12 వేల కేంద్రాల్లో ఇప్పటికే ఇండక్షన్ స్టవ్‌లు ఇచ్చామని, మిగిలిన కేంద్రాల్లోనూ త్వరలోనే ఇస్తామన్నారు.

## మార్కాపురం జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 14 మంది సజీవ దహనం

తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు.

## రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం: అయ్యన్నపాత్రుడు

స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.ఏపీ సచివాలయంలో స్పీకర్ మాట్లాడుతూ... రాజధాని విషయంలో ఇప్పటివరకు ఉన్న 'లీగల్ గ్యాప్'ను భర్తీ చేయడమే ఈ స్పెషల్ సెషన్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అని సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి, ఆ వెంటనే దాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4 వరకు జరగనున్న నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ పంపే ఈ తీర్మానాన్ని వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయిస్తామని వెల్లడించారు.ఈ ప్రక్రియ గనుక పూర్తయితే, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత లభిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రాజధానిని మార్చడం లేదా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించడం సాధ్యం కాదు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడి అసెంబ్లీ హాల్‌లో ప్రత్యేక సమావేశం జరుగుతుందని స్పీకర్ తెలిపారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహిళాభ్యుదయమే మన ధ్యేయం

### టీడీపీ మండల ప్రధానకార్యదర్శి కె రాబర్ట్



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 26)**

తెలుగుదేశం పార్టీ 1982వ సంవత్సరం మార్చి 29వ తేది తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసి ఆంధ్రప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచిపోయారని తెలుగుదేశం పార్టీ మండల ప్రధానకార్యదర్శి కొండేపోగు రాబర్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో పెట్టె సందర్భంగా అన్ని పార్టీలు ఆమోదించాలని ఆశాబావం వ్యక్తం చేశారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను మహారాణులుగా చూడాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభలో మొదటి మహిళా స్పీకర్ గా ప్రతిభా భారతిని ఎన్నుకున్నది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలను లక్షాధికారులుగా చేయాలనే లక్ష్యంతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయించింది మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించి వారు కుటుంబానికి చేదోడువాడోడుగా ఉండటానికి ఆర్టీసీ లో కండక్టర్ ఉద్యోగాలు కల్పించినారాన్నారు.సంక్షేమ పథకాలు తల్లికి వందనం స్త్రీ శక్తి దీపం పథకాల తోపాటు సాగుభూమి నివాస స్థలాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళల భద్రతకు భరోసా నిస్తూ ఆడపిల్ల జోలికొస్తే ఆరోజే ఆఖరిరోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవ వనరులు విద్యా మరియు ఐ టి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ప్రకటించటం తెలుగుదేశం పార్టీకి మహిళలపై ఉన్న గౌరవాన్ని చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. మనలో సంఖ్యాపరంగా కూడా సరిసమానంగా ఉండే మహిళలు అన్నిరంగాలలో పోటీపాడుతున్నారని కుటుంబంలో కూడా తల్లిగా చెల్లిగా కూతురిగా భార్యగా బాధ్యతలు నెరవేర్చుతున్న మన సోదరీమణులందరికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోను 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికలలోను మహిళలను మహారాణులుగా చేసే బాధ్యత మనందిరిపై ఉందని తెలిపారు.

## సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు

### ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో అభిమానుల ఫిర్యాదు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)**

సొహైల్ అహ్మద్ అనే వ్యక్తి తన ఇంస్టాగ్రామ్ లో హిందూపురం ఎమ్మెల్యే, కేంద్ర ప్రభుత్వ పద్మభూషణ్ గ్రహీత, బసవరామ తారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ పై అనుచిత, నిరాధార ఆరోపణలు వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ గురువారం ప్రకాశం జిల్లా ఎన్‌బికె ఫ్యాన్స్ తరపున ఒంగోలులోని తాలూకా పోలీస్ స్టేషన్లో అభిమానులు ఫిర్యాదు చేశారు. నందమూరి బాలకృష్ణ, అసెంబ్లీకి మద్యం తాగి వస్తారని అర్థం చేస్తూ అవమానకరంగా మాట్లాడడాన్ని వారు తీవ్రంగా ఆక్షేపించారు. ఎమ్మెల్యేను అగౌరవ పరిచేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని వారు అన్నారు. సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణ గౌరవానికి భంగం కలిగించేలా అభిమాన మనోభావాలను కించపరిచేలా మాట్లాడడం పై వారు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ కృష్ణ కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వెంటనే సోహెల్ అహ్మద్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే తన ఇంస్టాగ్రామ్‌ను, తన పేరున గల ఇతర సామాజిక మాధ్యమాలను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని వారు సిఐను కోరారు. ప్రకాశం జిల్లా ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు రావి వాసు, ఒంగోలు నగర ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు కాట్రగడ్డ వంశీ, ఫిర్యాదు చేశారు. వారి వెంట ఎన్‌బికె ఫ్యాన్స్ హనీఫ్ ఖాన్, కొమ్మాలపాటి మనోజ్, బెల్లం రామకృష్ణ, యమల బాలకృష్ణ, బెజవాడ మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

## సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించిన కమిషనర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)**



ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరావు గురువారం కొత్త మామిడిపాలెంలోని జీటీఎస్‌నందు ఏర్పాటు చేసిన సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ని నగరపాలక సంస్థ ఎంఈతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా, కమీషనర్ నూతనంగా జిటిఎస్ లో ఏర్పాటు చేసిన ఎంఆర్‌ఎఫ్ యూనిట్, కన్స్ట్రక్షన్ అండ్ డెమొలోషిన్ యూనిట్ ప్రాంతాలను పరిశీలించటం జరిగింది.అలానే జీటీఎస్ నందు వస్తున్న తడి చెత్త నుంచి ఏర్పాటు చేసిన వర్మి కంపోస్ట్ ని పరిశీలించారు. అలానే జీటీఎస్‌లోనికి వెళ్ళటానికి నూతనంగా వేస్తున్న రోడ్ పనులను ఎంఈతోతో పరిశీలించారు.తరువాత కమీషనర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ, ఈ సారి స్వచ్ఛ సర్వేక్షణ్ లో మన ఒంగోలు నగరానికి అవార్డు తీసుకురావటానికి సిబ్బంది అందరూ కూడా కష్టపడుతున్నారు అని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్‌తో పాటు, ఎంఈ ఏసయ్య, ఇంచార్జి నాగార్జున పాల్గొన్నారు.







## భూ సేకరణకు రైతులు సహకరించాలి

**ఎస్‌డిసి విజయజ్యోతి కుమారి**

**కొంగపాడు రైతులతో అధికారుల ప్రత్యేక సమావేశం.**

**నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధం**

**గిట్టుబాటు ధర పై రైతుల విన్నపం**



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 26)**

కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామమైన మణికేశ్వరం ఎస్సీ సామాజిక వర్గానికి నివాస స్థలాలు కేటాయించేందుకు చేపట్టిన భూ సేకరణ ప్రక్రియపై గురువారం కొంగపాడు రైతులతో స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి కుమారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మణికేశ్వరం ఎస్సీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఈ భూమిని సేకరిస్తున్నామని, ఇందుకు భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రాజెక్టు పురోగతికి, పేదల సంక్షేమానికి రైతులు సానుకూలంగా స్పందించి సహకరించాలని ఆమె కోరారు.


**ధర పై రైతుల వినతి :**

సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ.. ప్రస్తుతం మార్కెట్ ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన రేటు కంటే బయట విక్రయ ధరలు అధికంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకొని గిట్టుబాటు ధర నిర్ణయించాలని ఎస్.డి.సిని కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ.. రైతులు తెలిపిన అభ్యంతరాలను, ధరల వ్యత్యాసాన్ని ఉన్నతాధికారుల మరియు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ప్రాజెక్టు సర్వేయర్లు కోటం రాజు, అరుణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అరుణ, రైతులు కొల్లి కోటేశ్వరరావు, హనుమంతరావు, కరి శీను, గుడిపాటి ఆంజనేయులు, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు

**జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్**

**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 26)**



శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని స్మరించుకుంటూ జరుపుకునే శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రజలందరికీ జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం, న్యాయం, అంకితభావంతో పనిచేసే నాయకత్వం, ఇవన్నీ శ్రీరాముని జీవితం మనకు నేర్పిన గొప్ప సందేశాలు. ప్రతి ఒక్కరి జీవితంలో ధర్మం నిలవాలి. ప్రతి ఇంట్లో ఆనందం వెలగాలి. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి – ఇదే మన సంకల్పం కావాలి. శ్రీరాముని ఆదర్శాలు మనకు మార్గదర్శకం కావాలి. సీతా సమేత కోదండరాముడి కరుణా కటాక్షాలు మీ అందరిపై ఉండాలని, పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.











షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

27.03.26 శుక్రవారం


# మృత్యుఘోష.....



- మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో 14 మంది సజీవ దహనం
- చీమకుర్తి నుంచి కంకర లోడ్‌తో వస్తున్న టిప్పర్
- పలకల క్వారీ దగ్గర టిప్పర్ ను ఢీ కొట్టిన బస్సు
- నిద్రలోనే 14 మంది సజీవ దహనం
- కాలి బూడిదైన ట్రావెల్ బస్సు
- ఢీకొన్న వెంటనే క్షణాలలో వ్యాపించిన మంటలు
- బస్సులో కనిగిరి, పామూరు, వింజమూరుకు చెందిన వాసులు
- ప్రమాదానికి గురైన బస్సు హరికృష్ణ ప్రైవేటు ట్రావెల్స్‌గా గుర్తింపు
- గుర్తించలేని స్థితిలో మృతదేహాలు
- పూర్తిగా కాలిపోయి మాంసపు ముద్దలాగా మారిన డెడ్ బాడీలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 26)

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను హరికృష్ణ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు త్వరితగతిన కొనసాగాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం ఉదయం 6 నుంచి 6.30 గంటల మధ్యలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వారిలో ఐదు మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.



మార్కాపురం ప్రమాదం..

ముందే ఆందోళన వ్యక్తం చేసిన ప్రయాణికులు

మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 14 మంది మృతదేహాలను వెలికితీశారు. (తరువాయి 4లో...)

## తల్లి ప్రేమను ప్రపంచానికి చూపిన రమాదేవి

### తను మంటల్లో కాలిపోతూ కొడుకును రక్షించిన తల్లి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 26)

తల్లి ప్రేమ ఎంత గొప్పదో తెలిపేందుకు నిదర్శనంగా ఉప్పు రమాదేవి మరో సారి ప్రపంచానికి తెలియజేసింది. మార్కాపురం మండలం రాయువరం వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సులో ఉప్పు రమాదేవి, ఉప్పు మనోహర్‌లు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రయాణంలో ప్రమాదం జరిగిన వెంటనే ఎంతో భవిష్యత్ ఉన్న తన కొడుకును రక్షించేందుకు ఏ తల్లి చేయని సాహసం ఆమె చేసింది. ఆమె చనిపోతానని తెలిసి కూడా (తరువాయి 4లో...)

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

### రాష్ట్ర హోం మంత్రి అనిత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 26)

మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. గురువారం ఆమె డిజిపి హరీష్ కుమార్ గుప్తా, రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ పి రాజబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. (తరువాయి 4లో...)

## ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం

### 20 సార్లు కాల్ చేసిన స్పందించని అధికార యంత్రం

### సకాలంలో స్పందించని పోలీస్ డయల్ నెంబర్ 100...

### అంబులెన్స్ 108....

### కన్నీరు మున్నీరుతో చిన్నారి ఆవేదన...

### మార్కాపురం ఎమ్మెల్యేకు వివరిస్తున్న చిన్నారి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 26)

మార్కాపురంలో బస్సు ప్రమాదం జరిగిన వెంటనే సాయం కోసం 108, 101, డయల్ 100కి బయటపడ్డ (తరువాయి 4లో...)

## రియల్ హీరో సిఐ సుబ్బారావు

### ఘటనా స్థలానికి చేరుకొని మంటలను సైతం లెక్కచేయకుండా క్షతగాత్రులను కాపాడిన సిఐ

### అభినందనలు తెలియజేసిన ప్రజలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 26)

సాధారణంగా సినిమాల్లో మనం ఎక్కడైనా బస్సు ప్రమాదం జరిగి మంటల్లో ప్రయాణీకులు కాలిపోతుంటే హీరో అక్కడకు చేరుకుని వారి రక్షించడం చూస్తుంటాం. కానీ నిజ జీవితంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా క్షతగాత్రులను కాపాడడమే తన విధిగా భావించి మార్కాపురం సిఐ సుబ్బారావు, అగ్నిమాపక కేంద్ర అధికారి రామకృష్ణ, రిటైర్డ్ ఆర్మీ జవాన్ వెంకటేశ్వర్లు మార్కాపురం మండలం రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో మంటలను సైతం లెక్కచేయకుండా క్షతగాత్రులను రక్షించారు. క్షతగాత్రులను బయటకు తీయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. బస్సులో ఓ వైపు మంటలు వస్తున్నా మరో వైపు క్షతగాత్రులను బయటకు తీసేందుకు సిఐ సుబ్బారావు అహర్నిశలు శ్రమించి దాదాపు 28 మందిని ప్రమాదం నుంచి రక్షించారు. సిఐ సుబ్బారావుకు మార్కాపురం (తరువాయి 4లో...)





## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

### ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 26)

మార్కాపురం జిల్లాలో బస్సు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతోన్న వారికి రూ.2 లక్షల చొప్పున సాయం అందించాలని సూచించారు. మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్ర మంత్రివర్గం గురువారం తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. బస్సు ప్రమాద ఘటనలో పలువురు మృతి చెందటం (తరువాయి 4లో...)

## రియల్ హీరో సిఐ సుబ్బారావు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను సైతం

అగ్నిమాపక కేంద్ర అధికారి రామకృష్ణ, రిటైర్డ్ ఆర్మీ జవాన్ వెంకటేశ్వర్లు కూడా తమ ప్రాణాలను లెక్కచేయకుండా సిఐకి సహకరించి బస్సులోని క్షతగాత్రులను బయటకు తీసేందుకు శ్రమించారు. వారందరిని జిల్లా ప్రజలు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

వివరాల్లోకెళ్తే బుధవారం రాత్రి జగిత్యాల నుండి నెల్లూరు జిల్లా కలిగిరికి ప్రయాణికులతో బయలుదేరిన హరికృష్ణ ప్రైవేటు ట్రావెల్స్ కు చెందిన బస్సు గురువారం ఉదయం మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామ సమీపంలో అనుకోని ప్రమాదం సంభవించి అగ్నికి ఆహుతయ్యింది. ఈ సమాచారం అందుకున్న మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, మార్కాపురం అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్ రామకృష్ణ హుటాహుటిన తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తమ ప్రాణాలను, తమ సిబ్బంది సైతం పణంగా పెట్టి క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ వెంకటేశ్వర్లు, ఇతర వాలంటీర్ల సహాయంతో తమ తమ శాఖలకు చెందిన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. దట్టమైన అగ్నికీలలు ఎగసిపడుతున్న తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇరువురు అధికారులు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ సహాయక చర్యలు ముందుకు తీసుకొని వెళ్లారు. ఎప్పటికప్పుడు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహాయంతో అంబులెన్స్ సిబ్బంది సహకారాలతో క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. పూర్తిస్థాయిలో మంటలను అదుపులోకి చేసిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ అగ్నికి ఆహుతైన బస్సులోకి ప్రవేశించి చల్లా చెదురుగా పడి ఉన్న మృతదేహాలను వారి శరీర భాగాలు ఎక్కడ మిస్ కాకుండా జాగ్రత్తగా వాటిని వాలంటీర్ల సహాయంతో క్రిందకు దించేందుకు తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మృతదేహాలను కిందికి దించారు. ఈ ఇరువురు అధికారులు చూపించిన చొరవకు అక్కడి ప్రజలు కళ్ళల్లో నీళ్లు చమ్మగిళ్ళక తప్పలేదు. ఇలాంటి అధికారులు తమ ప్రాంతంలో సేవలు అందించడం నిజంగా ఈ ప్రాంత ప్రజల అదృష్టమని కొనియాడారు. ఈ ఇరువురి అధికారుల ఉద్యోగ నిబద్ధత ఈ పశ్చిమ ప్రకాశానికి ఎంతో గర్వకారణమని అభివర్ణించారు.

# మృత్యుఘోష.....




ట్రావెల్ బస్ ప్రయాణం

హరికృష్ణ ట్రావెల్ బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరింది. నెల్లూరు జిల్లా కలిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి, కొనకనమిట్ల, పొదిలి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న మార్కాపురం జేసీ పి శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు.

బస్సు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణం..

ప్రమాద సమయంలో బస్సులో 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. టిప్పర్‌ను బస్సు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సులో మంటలు వ్యాపించాయి. ప్రమాదంతో బస్సు అద్దాలు పగలగొట్టి కొందరు ప్రయాణికులు కిందకి దూకారు. స్లీపర్ బస్సు కావడంతో బయటపడేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. మృతుల్లో ఎక్కువ మంది స్లీపర్ బెర్తుల పై ఉన్నవాళ్లేనని తేలింది. బస్సు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. .




ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్ పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంట సేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

**మృతుల వివరాలు ఇవే.....**

1. **తమ్మిశెట్టి పిచ్చమ్మ (80), చల్లగిరిగిల, కనిగిరి మండలం.**
2. **తమ్మిశెట్టి రుక్మిణి (26), చల్లగిరిగిల, కనిగిరి మండలం.**
3. **ఉప్పు రమాదేవి (45), లింగారెడ్డిపల్లి, కనిగిరి మండలం.**
4. **అంబటి అనిల్ (27), పెదారికట్ల, కొనకనమిట్ల మండలం.**
5. **అంబటి లియో (5 నెలలు), పెదారికట్ల, కొనకనమిట్ల మండలం.**
6. **ముత్తంగి వెంకటేశ్వర్లు (45), దాసరిపల్లి, ఉదయగిరి మండలం.**
7. **బండారు పద్మ (28), కనిగిరి.**
8. **నర్సంగి ప్రభావతి (36), ఉన్నగురవాయిపాలెం, పొదిలి మండలం.**
9. **నర్సంగి చైత్ర (6), ఉన్నగురవాయిపాలెం, పొదిలి మండలం.**
10. **పొదిలి మహేంద్ర (17), చౌడవరం, వెలిగండ్ల మండలం.**
11. **కత్తి జయరాములు, మంగలకట్ట, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా.**
12. **దేవెండ్ల రామయ్య, బిసి కాలనీ, కనిగిరి.**
13. **ఆత్మకూరి చిన్న (45), బొమ్మరాజుపల్లి, కనిగిరి మండలం.**
14. **చిలకపాటి వెంకటేష్, గొట్టిగుండ్ల, కొండాపూర్ మండలం, నెల్లూరు జిల్లా.**





## రాములోరి కళ్యాణనికి సర్వ సిద్ధం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 26)** శ్రీరామనవమిని పురస్కరించుకుని మండలంలోని చిన్నగంజాం అన్నపూర్ణ థియేటర్ పక్కన గల పూరతన శ్రీ సీతారామాలయం నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, మహారాజ పోషకులు, దాతల ఆధ్వర్యంలో శ్రీ భూ సమేత భావనారాయణ స్వామివారి కోవెలలోని శ్రీ సీతారామా బాలాలయంలో కళ్యాణ అత్యంత ఘణంగా కల్యాణ మహోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త మోటుమర్రి రామసుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ సీతారాముల కల్యాణం సందర్భంగా శ్రీ సీతారామా బాలాలయన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేసినట్లు తెలిపారు. సీతారాముల కల్యాణం సందర్భంగా 30 మంది దంపతులతో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉచిత అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియాజేసారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలాని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

## మండల ప్రజలకు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు

**పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్)**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)** సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, మద్దిపాడు మండల కూటమి నాయకులకు, పెద్దకొత్తపల్లి ప్రజలకు టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.ఎస్.ఆర్) గురువారం ఓ ప్రకటనలో శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మహోన్నత వ్యక్తి,ధర్మ నిరతికి,సత్య నిష్ఠ కు పరాకాష్ట,ధర్మ స్వరూపుడు శ్రీ రామ చంద్రుడు సత్య పరిపాలనలో రామ రాజ్యాన్ని మనకు చూపించిన దార్శ నికుడు శ్రీరామచంద్రమూర్తి మనందరికీ ఆదర్శమని అటువంటి శ్రీరామ చంద్ర మూర్తి, సీతాదేవి తల్లి ఆశీస్సులతో ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

రోడ్డు ప్రమాదంలో 14 మంది మరణించారని, 28 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం కొంత మందిని ఒంగోలు, గుంటూరుకు తరలించామని తెలిపారు. ప్రమాద ఘటన పై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బస్సు ప్రమాదాలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరగటం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక నిఘా పెడతామన్నారు. త్వరలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చట్టాలు తీసుకొస్తామన్నారు. కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రులకు పూర్తిగా కోలుకొని ఇంటికి వెళ్లే వరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వీరి వెంట మార్కాపురం, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, రవాణా శాఖ జిల్లా అధికారి సుశీల, డిఎస్పి నాగరాజు ఉన్నారు.








## ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం

బాధితులు ఫోన్ చేశారు. కానీ డయల్ 100 నెంబర్ కలవలేదన్నారు. 19 సార్లు ఫోన్ చేసినా 108 సిబ్బంది కనీసం ఫోన్ తీయలేదని ఓ చిన్నారి మార్కాపురం ఆసుపత్రిలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి వివరించింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హలచల్ చేస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం సరిగా పని చేయడం లేదని ఆ చిన్నారి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. చివరగా 20 నిమిషాల తర్వాత 108 సిబ్బంది అక్కడికి చేరుకున్నా అప్పటికే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయిందని ఆ చిన్నారి ఎమ్మెల్యేకు వివరించింది.

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

పట్ల సంతాపాన్ని తెలిపింది. బాధిత కుటుంబాలకు రాష్ట్ర మంత్రివర్గం సానుభూతిని తెలియచేసింది. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని, బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదాల నివారణతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రవాణా, రహదారులు, భవనాల శాఖ, పోలీసు, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రణాళికలు అమలు చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. రాయవరం ప్రమాద ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

## తల్లి ప్రేమను ప్రపంచానికి చూపిన రమాదేవి

తన కుమారుడు రక్షించేందుకు శత విధాల ప్రయత్నించి సఫలం చెందింది. కుమారుడు మనోహర్‌ను బస్సులో నుంచి బయటకు గెంటివేసింది. తాను కూడా బయటకు వచ్చేందుకు ప్రయత్నించినా అప్పటికే మంటలు ఎక్కువ కావడంతో ఆ మంటల్లోనే ఆమె కన్నకొడుకు కళ్ళ ఎదుటే కాలిబూడిదైపోయింది. ఈ హృదయవిదార ఘటనలో కొడుకు దుఖానికి అవధులు లేకుండా పోయింది. విషయం తెలిసిన కనిగిరి ప్రాంతంలో ఆ కన్నతల్లి ప్రేమకు ప్రతి ఒక్కరూ దాసోహమయ్యారు. ఎక్కడైనా బిడ్డలు తప్పు చేస్తే మందలించే తల్లులను చూసాం... పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వాలంటే ఇష్టం లేని తల్లి తనకు పుట్టిన బిడ్డను చంపుకున్న తల్లి గాథలు వింటున్నాం. కాని 45 ఏళ్ళ వయస్సు ఉన్న ఉప్పు రమాదేవి తన కుమారుడును రక్షించేందుకు తాను అగ్నికి ఆహుతైంది. ఓ తల్లి కొడుకు పై ఉంచే ప్రేమను తెలయజేస్తుందని ప్రజలంటున్నారు. ఇది కదా తల్లి ప్రేమ అంటే...ఆ మాతృమూర్తి రమాదేవికి జోహార్లు తెలియజేశారు.

# ఐద్వా జిల్లా అధ్యక్షులుగా నెరుసుల మాలతి, కార్యదర్శి కంకణాల రమాదేవి




## ఆఫీస్ బేరర్సగా 5 మంది
## 17 మందితో జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఎస్‌కె మున్వర్ సుల్తానా అధ్యక్షతన జరిగింది జిల్లా అధ్యక్షులుగా నెరుసుల మాలతి కార్యదర్శిగా కంకణాల రమాదేవి ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలియజేశారు. ఐదు మంది జిల్లా ఆఫీస్ బేరర్స్, 17 మందితో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. గురువారం ప్రజాసంఘాల కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలు కు సంబంధించినవి పదకాలలో ఇప్పటికి ప్రారంభించనివి వెంటనే ప్రారంభించాలని వాటిలో ముఖ్యంగా మహాశక్తి పథకం 18 నుండి 56 సంవత్సరాల లోపు మహిళలందరికీ నెలకు 1500 చొప్పున ఇస్తామన్న పథకం అమలు కాలేదని అన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామన్న మాట అమలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఒక సిలిండర్కు కొంతమందికి డబ్బులు పడ్డాయని రెండవ సిలిండర్ కి అత్యధిక శాతం మందికి డబ్బులు రాలేదని ఇక మూడో సిలిండర్ ఊసే లేదని తెలిపారు. సిలిండర్ కు ప్రభుత్వమే ముందుగా డబ్బులు చెల్లించాలని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి 14 రకాల నిత్యవసర వస్తువులు వాహనాల ద్వారా అర్హులందరికీ ఇంటి వద్దనే అందించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఏ ప్రజలు కోర నటువంటి మద్యం షాపులను విచ్చలవిడి అమ్మకాలకు అనుమతి ఇవ్వటం విచారకరమని అన్నారు. జిల్లాలో 183 మద్యం షాపులకు అనుమతించారని, వేలాదిగా బెల్ట్ షాపులు 24 గంటలు ప్రజలకు విశేష సేవలందిస్తున్నాయని ఎద్దేవా చేశారు. నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మహిళలు, చిన్నారుల పై నిత్యం జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టాలని, వేధింపుల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని మహాసభలు డిమాండ్ చేశాయన్నారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మిద్దామని సమావేశం లో తీర్మానించినట్లు తెలిపారు. మహిళా సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా మహిళలను చైతన్య చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సమావేశం ముగింపులో నూతన కమిటీని ఎన్నుకున్నామని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులుగా యస్ కె మున్వర్ సుల్తానా, సహాయ కార్యదర్శిగా జి ఆదిలక్ష్మి, కోశాధికారిగా బి రాజ్యలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులుగా యస్‌కె మల్లికా, ఎస్కే నాగూర్ బి, కె రాజేశ్వరి, బంకా పద్మ, బి గోవిందమ్మ, అంగలకుర్తి విశ్రాంత, తాండవ లక్ష్మి, ఎ మాధవి, యం విజయలక్ష్మి, యం పద్మ, జి శారద, కె ప్రమీల ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు.

# నేడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 26)
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పంగులూరు, కొరిశపాడు మండలాలలో పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ సిబ్బంది ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంటలకు రామకూరు గ్రామం, 11 గంటలకు పి. గుడిపాడు, 11:30 గంటలకు కుర్రవానిపాలెం గ్రామాలలో పర్యటిస్తారని వారు పేర్కొన్నారు. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, మార్చి 26)
మండలంలోని గుడిపాటిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోన నాగభూషణం గత ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పడి మరణించడం జరిగింది. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబానికి ఆర్థికంగా భరోసాగా ఉండాలని విన్నవించారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభర్థన మేరకు నాగ భూషణం కుటుంబానికి పార్టీ సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షలు మంజూరు చేయటం జరిగింది. గురువారం వారి స్వగ్రామం వెళ్లి వారి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోన ప్రతాప్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వెన్నా రమణారెడ్డి, గుంటక నరసింహారెడ్డి, గోనా డేవిడ్ (రిటైర్ టీచ్చర్), బేతం మన్నేష్, గోనా చక్రి, గోనా ఆమోష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రామ చంద్ర పెట్రోల్ బంకులో తనిఖీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 26)
మండల కేంద్రమైన ఉలవపాడులోని శ్రీ రామచంద్ర పెట్రోల్ బంక్ నందు గురువారం సాధారణ తనిఖీలో భాగంగా కందుకూరు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పెట్రోల్, డీజిల్ యొక్క నాణ్యత, స్టాక్ రిజిస్టర్, తదితర అంశాలు విచారణ చేపట్టారు.

# పొదిలిలో రూ.5 లక్షలు చోరీ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 26)
సినీ పక్కిలో బ్యాంకు నుంచి నగదు తీసుకెళ్తున్న వ్యక్తిని వెంబడించి రూ.5 లక్షల కొట్టేసిన మైనర్ బాలుడు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని రథం రోడ్ లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి నగదు తీసుకుని మోటార్ సైకిల్ బైక్ పై వెళ్తున్న ఒక వ్యక్తిని అనుసరించి ఐదు లక్షల రూపాయల నగదు కొట్టేసిన సంఘటన పొదిలిలో సంచలనం సృష్టించింది. రామాపురం గ్రామానికి చెందిన ఒక వ్యాపారి తన కుటుంబ సభ్యుల ద్వారా బ్యాంకులో నగదు డ్రా చేసుకొని రథం రోడ్డు నుంచి అమ్మవారి శాల వీధి మీదుగా మెయిన్ రోడ్‌లో రాముల వారి గుడి వద్ద ట్రాఫిక్‌లో ఆగాడు. వ్యాపారి బండిలో లగేజీ డబ్బా నుంచి తాళం పెట్టి డబ్బాలో ఉన్న ఐదు లక్షల రూపాయల నగదును తీసుకొని ఓ మైనర్ బాలుడు పరారయ్యాడు. ట్రాఫిక్‌లో ఆదమరిచి ఉన్న వ్యాపారి డబ్బా శబ్దం రావడంతో వెంటనే బండి దిగి పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ మరల అమ్మవారి శాల వీధిలో సదరు బాలుడు పరారయ్యాడు. అనుకోని ఈ ఘటనతో వ్యాపారి ఒక్కసారిగా ఆవాక్కై నిందితుని పట్టుకునేందుకు ప్రయత్నించి విఫలమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్యాపారస్తుని అనుసరించి దొంగతనానికి పాల్పడిన వ్యక్తి చిన్న పిల్లాడి లాగా మైనర్ లాగా ఉన్నాడని వ్యాపారి తెలిపాడు. ఈ చోరీ ఘటన పై పొదిలి ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# మహాసభ అధ్యక్షుడిగా లక్ష్మయ్య ఎంపిక




(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మార్చి 26)
ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఇల్లూరి లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. వేటపాలెంలో మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రత్తి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా మహాసభలో కీలక పదవులు నిర్వహించిన పల్లపోతు వెంకటేశ్వర్లును జనరల్ సెక్రటరీగా నియమించాలని తీర్మానించారు. కార్యక్రమంలో వంకా శ్రీనివాసరావు, కోటి స్వామి గుప్తా, గొడవర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్‌లతో సమావేశం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 26)
మండల కేంద్రమైన ఉలవపాడు తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఆధ్వర్యంలో గురువారం ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్ మండలంలోని మొత్తం అన్ని గ్రామాల రేషన్ డీలర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించిన తేదీలలో, సమయాలలో రేషన్ షాప్ లు కచ్చితంగా నిర్వహించడం, ఎక్కడా కూడా అసమర్ధతకి తావివ్వ కుండా క్రమశిక్షణతో పనిచేయాలి అని సూచనలు చేశారు.

# ప్రజా దర్బార్‌లో నియోజకవర్గ ఎమ్మెల్యేకి వినతి పత్రం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 26)
పట్లవీడు-ముటుకూరు సర్వీస్ గల బస్సు ముటుకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ చివరన ఉన్న బస్టాండ్ వరకు నడిపేలా చూడాలని గురువారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయం నందు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయనను కలిసి పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల నుండి మండాది పట్లవీడు,ఎర్రబాలెం మీదుగా ముటుకూరు వెళ్తున్న పట్లవీడు- ముటుకూరు సర్వీస్ గల బస్సు ముటుకూరులోని బ్రహ్మం గారి గుడి వరకు వచ్చి అక్కడనుండి తిప్పుకొని మరల మాచర్ల వెళ్తుందని బ్రహ్మంగారి గుడి వద్ద నుండి ఎస్సీ కాలనీ దూరంలో ఉంటుందని ఎస్సీ కాలనీ నుండి ఎక్కువ మంది ప్రయాణికులు,ప్రజలు ఈబస్సులో ప్రయాణించటం జరుగుతుందని ప్రధానంగా వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు, విద్యార్థులు వృద్ధులు గర్భిణీలు,ఆశ వర్కర్లు ఈ కాలనీ నుండే ఎక్కువగా బస్సులో ప్రయాణించటం జరుగుతుందని, ఈ బస్సు గుడి వద్ద ఆగటం వల్ల కాలనీ నుండి కాలినడకన నడుచుకుంటూ వచ్చేలోపే బస్సు వెళ్ళిపోవడం జరుగుతుందని, ఈ విధంగా జరగడం వల్ల పలుమార్లు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని, ఈ సమస్యను ఎదుర్కొన్నారని నిరాశతో వెనుతిరగటం జరిగిందని,పనులు నిమిత్తం చేరవలసిన గమ్యస్థానానికి చేరుకోలేక పోవడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించి మేము సమస్యను పరిష్కరించమని మాచర్ల ఆర్టీసీ డిఎం వీరస్వామికి ఫిబ్రవరి నెలలోఅర్జీ ఇవ్వటం జరిగిందని ఆయన సమస్యను పరిష్కరించకపోవడంతో 2026 సోమవారం 23 వ తారీఖున మాచర్ల తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ వాణికి అర్జీ ఇవ్వటం జరిగిందని అయినా సమస్య పరిష్కారం కాలేదని, ముటుకూరు ఎస్సీ కాలనీ ప్రయాణికుల ప్రజల సౌకర్యార్థమై పట్లవీడు-ముటుకూరు సర్వీస్ గల బస్సును ముటుకూరు ఎస్సీ కాలనీ చివరన ఉన్న బస్టాండ్ వరకు నడిపేలా చూసి సమస్యను పరిష్కరించాలని ఆయనను కోరారు. ఈసమస్యపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ డిఎం వీరస్వామిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే ఏలూరి**

**నియోజకవర్గానికి రూ.38.74 కోట్ల జల జీవన్ నిధులు**

**12 గ్రామాల్లో నీటి మౌలిక అభివృద్ధి పనులు**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 26)**

ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ రాజ్ , గ్రామీణ జలవనరుల శాఖ జి.ఓ.ఎం.ఎస్ నెం.54 ద్వారా పర్చూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సదుపాయాల మెరుగుదలకు రూ.38.74 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.జల్ జీవన్ మిషన్ కింద తాగునీరు అందేలా ఈ పనులు చేపట్టనున్నారు.

**12 గ్రామాలకు లబ్ధి...**

ఈ నిధులతో చిన్నగంజాం, యద్దనపూడి, ఇంకొల్లు, పర్చూరు మండలాల్లోని రాజుబంగారుపాలెం, కటంవారిపాలెం, కొడూరివారిపాలెం, అనంతవరం, సురవరపుపల్లి, యద్దనపూడి, చింతపల్లిపాడు, ఇంకొల్లు, అన్నంబొట్లవారిపాలెం, ఇనగల్లూ, తన్నీరు వారిపాలెం, పర్చూరు, గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. ఇంకొల్లు గ్రామానికి రూ.9.94 కోట్లు, పర్చూరు గ్రామానికి రూ.10.41 కోట్లు కేటాయించడం విశేషం.

**ప్రభుత్వం దృష్టికి సమస్య....**

గ్రామాల్లో తాగునీటి కొరత, పాత పైప్‌లైన్లు, సరిపడని నిల్వ సదుపాయాల సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు, మంత్రులతో సమీక్షలు నిర్వహిస్తూ ఈ ప్రతిపాదనలకు ఆమోదం పొందేలా కృషి చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

**గ్రామీణ ప్రజలకు శాశ్వత పరిష్కారం...**

ఈ పనులు పూర్తయితే వేలాది కుటుంబాలకు నాణ్యమైన



తాగునీరు ఇంటి వద్దే అందుబాటులోకి రావడంతో పాటు, వేసవిలో తలెత్తే నీటి సమస్యలు తగ్గే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించడమే మా లక్ష్యం అన్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వం ముందుంచి నిరంతరం ప్రయత్నిస్తున్నాం. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

**మండలాల వారిగా...**

చిన్నగంజాం మండలం రాజుబంగారుపాలెం గ్రామానికి రూ.4.77 కోట్లు, కాటంవారిపాలెం గ్రామానికి రూ.61.65 లక్షలు, కోడూరువారిపాలెం గ్రామానికి రూ.58.95 లక్షలు, యద్దనపూడి మండలం అనంతవరం గ్రామానికి రూ.1.01 కోట్లు, సురవరపుపల్లి గ్రామానికి రూ.1.10 కోట్లు,

యాద్దనపూడి గ్రామానికి రూ.2.63 కోట్లు, చింతపల్లిపాడు గ్రామానికి రూ.1.39 కోట్లు, ఇంకొల్లు మండల కేంద్రానికి రూ.9.94 కోట్లు, పర్చూరు మండలం అన్నంబోట్లవారిపాలెం గ్రామానికి రూ.3.97 కోట్లు, ఇనగల్లు గ్రామానికి రూ.1.46 కోట్లు, తన్నీరువారిపాలెం గ్రామానికి రూ.81 లక్షలు, పర్చూరు గ్రామానికి రూ.10.40 కోట్లు.

## ఈతకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవ శాత్తు నీటిలో మునిగి మృతి





**(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 26)**

గోపవరం మండలం పెద్ద గోపవరం ఎస్సీ కాలనీ కి చెందిన కత్తి మల్లేష్ (38) అనే వ్యక్తి ఈతకు వెళ్లి మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు గురువారం మధ్యాహ్నం తన సమీప బంధువు చిన ఖర్మకు వెళ్లి అక్కడ నుండి తన గ్రామస్తులు, బంధువులతో కలిసి పెద్దగోపవరం గ్రామానికి వచ్చి చెరువు కట్ట ప్రక్కన ఉన్న బావి వద్దకు స్నానము చేయుటకు వెళ్లి ఆ బావిలోకి దిగి ఈదులాడుతూ ఒక్కసారిగా నీటిలో మునిగి పోయినట్టు బంధువులు తెలిపారు. అక్కడ ఉన్నవారు అతనికోసం బావిలోపల గాలించగా వారికి కనిపించక పోవడముతో అగ్నిమాపక శాఖ వారికి తెలుపగా, అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని వారి వద్ద ఉన్న పరికరముల సహాయముతో అతనిని బావి నీటిలో అడుగునుండి బయటకు వెలికితీసి వారి బంధువులకు అప్పగించగా. అతని బంధువులు తనని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చూపించగా అప్పటికే అతను మృతి చెందినాడని డ్యూటీ డాక్టర్ ధ్రువీకరించినారని. ఆ విషయము పై మృతుని భార్య రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## రెవెన్యూ కార్యాలయనికి కుర్చీలు బహుకరణ



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 26)**

మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో చిన్నగంజాం గ్రామ సోపిరాల గ్రామస్తులు తుమ్మలపెంట జయరావు, బాపయ్యలు కార్యాలయకి వచ్చే ప్రజల సౌకర్యార్థం, సామాజిక సేవలో భాగంగా ఎనిమిది కుర్చీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిటి సుజాత, విఆర్ఓలు అమంచి సత్యనారాయణ, నాగేశ్వరరావు, కళ్యాణ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)**

కొండారెడ్డిపల్లి ప్రజలకు నాగం వెంగయ్య యాదవ్ (చంటి) గురువారం ఓ ప్రకటనలో శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో అంగ రంగ వైభవంగా జరిగే కళ్యాణంలో ప్రజలందరూ పాల్గొనాలని, తెల్లవారుజామున జరిగే ఊరేగింపులో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# సర్కిల్‌లో విస్తృతంగా కూంబింగ్

**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 26)**

ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాలతో కందుకూరు డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యం, కందుకూరు సీఐ అన్వర్ భాష, కొండపి సీఐ సోమశేఖర్, ఎస్ఐలు ప్రేమ్ కుమార్, రమేష్ కొండేపి సర్కిల్‌లో విస్తృతంగా అంబేద్కర్ కాలనీ ఎస్సీ కాలనీలో గురువారం కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు. సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్ఐలు, 60 మంది ప్రత్యేక పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. డ్రోన్ కెమెరాల సహాయంతో గ్రామ పరిధిలోని ప్రధాన ప్రాంతాలు, అనుమానాస్పద స్థలాలు పర్యవేక్షించగా, ఇంటింటికీ సోదాలు నిర్వహించారు. మత్తు పదార్థాల నిల్వలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలు జరుగుతున్నాయా అన్న దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే సరైన పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 65మోటార్ సైకిళ్లు, 3ఆటోలు గుర్తించారు. సంబంధిత వాహన యజమానులకు చట్టబద్ధమైన పత్రాలు చూపించాలని సూచించి, పత్రాలు సమర్పించిన తరువాతే వాహనాలను తీసుకెళ్లవచ్చని పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించి, రికార్డులు పరిశీలించారు. ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడటం, నేరాల నివారణే లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కూంబింగ్ ఆపరేషన్‌తో ప్రాంతంలో అప్రమత్తత పెరిగిందని అధికారులు పేర్కొన్నారు.









# అరవింద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక సాంకేతికతో వైద్యం

**ఘనంగా మూడవ వార్షికోత్సవం**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)**

అరవింద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక సాంకేతికతో, అందరికి అందుబాటులో శాస్త్రీయబద్ధమైన వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఒంగోలు నగర పరిధిలో ప్రముఖ గ్యాస్ట్రో , పల్మనరి హస్పిటల్ అయిన "అరవింద్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్" వారు మూడవ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేతలు డాక్టర్ మందలపు నరేంద్రబాబు, డాక్టర్ భానుతేజ మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాలలో తమపై విశ్వాసం నమ్మకం ఉంచి ఆదరించిన ఒంగోలు పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. "మీ ఆరోగ్యం మా ధ్యేయం" అనే నినాదంలో ఈ మూడు సంవత్సరాలు అత్యాధునిక సాంకేతికతో, అందరికి అందుబాటులో శాస్త్రీయబద్ధమైన వైద్యం అందించగలగటం సంతృప్తిని ఇచ్చిందని డాక్టర్ నరేంద్రబాబు పేర్కొన్నారు. ఈ సాంకేతిక నైపుణ్యం వలన ఇప్పుడు ఇతర నగరాల నుండి కూడా రోగులు వస్తుండటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఫారెన్‌బాడీ కేసులు 3నెలలు నుండి 90 సంవత్సరాల వయసు గల వారి వరకు ప్రతి యొక్క కేసు, 100 పైగా ఇప్పటి వరకు విజయవంతంగా తీయడం జరిగిందన్నారు. ప్రజలు తమపై పెట్టిన ఈ నమ్మకాన్ని బాధ్యతగా తీసుకొని వైద్య నాణ్యతలో లోపం లేకుండా మరిన్ని నూతన వైద్య ప్రక్రియలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పాత్రికేయులకు, ప్రకాశం జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# చీరాలకు ఎమ్మెల్యే కొండయ్య చొరవతో జలజీవన్ మిషన్ నిధులు మంజూరు



**(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 26)**

జలజీవన్ మిషన్ పథకం కింద చీరాల నియోజకవర్గానికి రూ.28.74 కోట్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక చొరవతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ నిధులు విడుదలైనట్లు అధికారులు తెలిపారు. గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మాణం, ఇంటింటికి కుళాయిల ఏర్పాటు, ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తులకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఇందులో చీరాల మండలానికి రూ.17.53 కోట్లు, వేటపాలెం మండలానికి రూ.11.21 కోట్లు కేటాయించారు.

# మామిడిలో పండు ఈగ నివారణ పై

# సామూహిక ప్రదర్శన క్షేత్రాలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 26)

కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు వారు ఇంపాక్ట్ ఫుల్ ఇంటెర్వెన్సన్ క్రింద మామిడిలో పండు ఈగ నివారణకు మండలంలోని రాజుపాలెం, భీమవరం మామిడి రైతు సంఘంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు లింగాకార్శక బుట్టలు, ఫ్రూట్ కవర్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేవీకె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి ప్రసాద్ బాబు మాట్లాడుతూ పండు ఈగ సంస్య వల్ల గత 4 సంవత్సరాలుగా దాదాపు 40% పంటని రైతులు నష్టపోతున్నారని దీని నివారణకు కేవీకే వారు రైతులకు శిక్షణా కార్యక్రమం నిరహించి హోల్ విలేజ్ అప్రోచ్ లో రాజుపాలెం, భీమవరం గ్రామం మొత్తం విస్తీర్ణానికి సరిపడా 200 మంది రైతులకు లింగాకార్శక బుట్టలు, ఫ్రూట్ కవర్లు ఇవ్వడం జరిగింది. ఈ లింగాకార్శక బుట్టలను భూమినుండి 5 నుండి 6 అడుగుల ఎత్తులోగల కొమ్మలకు ఎకరాకు అక్కడక్కడా 5 నుండి 6 చొప్పున వేలాడ దీసుకోవాలని అలాగే కవర్లను మామిడి కాయలు నిమ్మకాయ సైజులో వున్నపుడు తొడుగుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా ఉధ్యాన అధికారి గోపి చంద్ గారు మాట్లాడుతూ పండుఈగ నివారణకు లోతు దుక్కులు చేసుకోవాలని, గత పంటయొక్క రాలిన పుచ్చిన పండ్లను ఏరి నాశనం చేయాలని అలాగే కాయలు కోసే 3 వారాల ముందు 1500 పిపియం వేపనూనె 2 మీ.లీ, డెల్టామెత్రిన్ 0.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.




కేవీకే శాస్త్రవేత్త డా.ఐ.వెంకటేష్ మాట్లాడుతూ తామర పురుగుల నివారణకు ఎకరాకు పసుపు, తెలుపు రంగు జిగురు అట్టలు 20 చొప్పున క్రింది కొమ్మలకు వేలాడ దీసుకోవాలని అలాగే ఫిప్రోనీల్ 2 మీ.లీ లేదా స్పైనోశాడ్ 0.3 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ఉధ్యాన అధికారి విశాల్ ఉధ్యన శాఖ ద్వారా అమలవుతున్న పధకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాయాంక్, జ్యోతి, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, ఎఫ్.పి.ఓ. సబ్యులు, ఉద్యాన సహాయకులు, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.






# ఒంగోలు సబ్ రిజిస్టర్ పై దాడి చేసిన పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి పై పోలీస్ కేసు నమోదు చేయాలి

**భూ కబ్జాలు సహించను అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూర్య ప్రకాష్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేయాలి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)

ఒంగోలు సబ్ రిజిస్టర్ పై దాడి చేసిన తెలుగుదేశం నాయకుడు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి పై పోలీస్ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ భూ కబ్జాలను సహించను అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒంగోలులో భూ కబ్జాలు చేస్తున్న అధికార తెలుగుదేశం పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. పేర్నమెట్ట సర్వేనెంబర్ 148 లో గల 01.4 సెంట్లు దళితుల భూమిని సదరు భూమిపై హక్కు లేని మంచికలపాటి కామేశ్వరి అను మహిళా వద్ద 2021లో అప్పటి వైఎస్ఆర్ పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి అక్రమంగా జిపిఏ తీసుకున్నాడు అన్నారు దీనిపై తరువాత అధికార బలంతో సదరు భూమిని చుట్టూ ఫెన్సింగ్ వేసి భూకబ్జా చేయగా సదరు దళితులు అడ్డుకొని పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ ల్యాండ్ గ్రాబింగ్ కేసు క్రైమ్ నెంబర్ 265/22 గా కేసు నమోదు చేయించారన్నారు. ఈ కేసులో అరెస్టు కాకుండా పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి హైకోర్టు నుండి స్టే ఆర్డర్ తెచ్చుకున్నాడు అన్నారు. తరువాత హైకోర్టు అప్పటి ఎస్పీ మల్లికా గర్గ్ కౌంటర్ తో రద్దుపరిచిందన్నారు. ప్రస్తుతం ఈ కేసు మహిళా డిఎస్పి విచారణ చేస్తుందన్నారు. ఈ క్రమంలో తమను మోసం చేసి మభ్యపెట్టి తమకు సంబంధం లేని పేర్నమెట్ట లోని అనేక సర్వే నెంబర్లుకు తమ వద్ద నుండి మోసపూరితంగా ప్రలోబపరిచి జిపిఏ పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి తీసుకున్నాడని మంచికలపాటి అనిత, తదితరులు ఆరోపించారు. మాట్లాడదాము అని పిలిచి మంచికలపాటి అనిత, కడప కామేశ్వరి తదితరులపై తెలుగుదేశం నాయకుడు సూర్య ప్రకాష్ రెడ్డి దాడి చేయగా గత సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన ప్రకాశం జిల్లా ప్రస్తుత ఎస్పి హర్షవర్ధన్ రాజు కు సదరు బాధ్యత మహిళలు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఘటనపై ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు విచారణ చేసినా కూడా కేసు నమోదు చేయలేదు. తదనంతరం జనవరి 18వ తేదీన సర్వే నెంబరు 148లో మరియు 138 మరికొన్ని సర్వే నెంబర్లలో పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి మోసపూరితంగా చేయించుకున్న జనరల్ పవర్ ఆఫ్ అటార్నీను కడప కామేశ్వరి మంచికలపాటి అనిత లు రద్దు చేసుకున్నారు. సదరు జిపిఏ రద్దు విషయాన్ని పత్రికల్లో బహిరంగ నోటీసు ద్వారా మరియు జిల్లా రిజిస్టర్ సబ్ రిజిస్టర్ కలెక్టర్ ఎస్పీలకు కూడా తెలియజేశారు. ఈ క్రమంలో అధికార తెలుగుదేశం పార్టీ నాయకుడిని అనే




అహంకారంతో ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం విధుల్లో ఉన్న ఒంగోలు సబ్ రిజిస్టర్ శ్రీనివాసరావు పై తెలుగుదేశం నాయకుడు పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి దాడి చేశాడు విధులకు ఆటంకం కలిగించి నీ అంత చూస్తాను అని బెదిరించి వీరంగం చేశాడు. ఈ సమయంలో రిజిస్టర్ ఆళ్ల బాల వీరాంజనేయులు కూడా కార్యాలయంలోనే ఉన్నాడు. తాలూకా ఎస్సై పనిభూషణ్ స్పెషల్ బ్రాంచ్ స్టేట్ సెంట్రల్ ఇంటెలిజెన్సీ వారు కూడా స్వయంగా పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి దౌర్జన్యకాండపై విచారణ జరిపారు కానీ ఒంగోలు తెలుగుదేశం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాలతో కేసు నమోదు చేయలేదు. ఇటీవల ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో అర్జీదారులు గట్టిగా మాట్లాడాడని ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న ఆదేశాలతో పోలీస్ కేసు నమోదు చేయడం జరిగింది. కావున జిల్లా కేంద్రమైన ఒంగోలులో కలెక్టర్ ఎస్పీలు ఉండే ఒంగోలులో గ్రూప్ వన్ అధికారి బిసి కులానికి చెందిన సబ్ రిజిస్టార్ శ్రీనివాసరావు పై తెలుగుదేశం నాయకుడు పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి చేసిన దౌర్జన్యం పై రిజిస్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాలను పరిశీలించి ఇప్పటికైనా తాలూకా పోలీసు వారు కేసు నమోదు చేయాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి, బొమ్మలు వంశీ, పత్రా బంగారం, వేలూరు శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.


# సీతారామపురంలో రాములవారి నగరోత్సవం

## నగరోత్సవంలో పాల్గొన్న ఈవో రావెళ్ల శివశంకర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)

ఒంగోలు నగరం సీతారామపురం లో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానములో శ్రీ సీతా, లక్ష్మణ సమేత శ్రీ రాములవారి నగరోత్సవం భక్తుల సహకారంతో గురువారం సాయంత్రం కన్నుల పండుగా జరిగింది. కోలాటం కన్నుల పండుగగా జరిగింది. శుక్రవారం సాయంత్రం 7 లకు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగును. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రావేళ్ల శివశంకర్, అర్చక స్వామి ముప్పాళ్ళ రాంబాబు, భక్తులు పాలేటి అంజయ్య, శ్రీదేవి, ఆనందరావు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.










## వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించిన ఎస్ఐ




(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, మార్చి 26)

మండలంలోని పొట్టి సుబ్బయ్య పాలెం హైవే జంక్షన్ వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జనార్ధన్ పాల్గొని హెల్మెట్ యొక్క అవశ్యకతను వాహనదారులకు వివరించారు. ఆపద సమయంలో హెల్మెట్ రక్షణ నిలిచి కాపాడుతుందని ఎస్ఐ జనార్ధన్ చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. అతివేగం ప్రమాదకరమని, వేగంగా వాహనాలు నడపవద్దని ఎస్ఐ జనార్ధన్ తెలియచేశారు.

## ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో అభివృద్ధి పనులు




(షణ్ముఖ వెలుగు, ఈపురుపాలెం, మార్చి 26)

బోయినవారిపాలెం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులను గురువారం మాజీ ఎంపీటీసీ సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు బోయిన కేశవులు పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆయన గుత్తేదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండ సహకారంతో 32 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. అలాగే బోయిన వారి పాలెం నుండి కుంకలమర్రు వరకు 8 కోట్లతో పైగా రోడ్డు నిర్మాణ పనులు జరిగాయని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే కొండయ్య ఆయన తనయుడు టిడిపి అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ నేతృత్వంలో తమ గ్రామం అభివృద్ధి చెందుతుందని కేశవులు చెప్పారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 26)



కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రఘువంశ రామయ్య సుగుణాల సీతమ్మ ఆదర్శ దంపతుల కళ్యాణ మహోత్సవం శ్రీరామనవమి మీ గ్రామ రామాలయంలో ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాముని అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 26)



శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని స్మరించుకుంటూ జరుపుకునే శ్రీరామనవమి పండుగ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ధర్మం నిలవాలి. ప్రతి ఇంట్లో ఆనందం వెలగాలి. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి – ఇదే మన సంకల్పం కావాలి. శ్రీరాముని ఆదర్శాలు మనకు మార్గదర్శకం కావాలన్నారు. సీతా సమేత కోదండరాముడి కరుణా కటాక్షాలు మీ అందరిపై ఉండాలని, పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కాపురం బస్సు ప్రమాద ఘటన పై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 26)

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో చోటుచేసుకున్న ఘటనపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంబంధిత అధికారులతో, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో ఫోన్ లో మాట్లాడి, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## రాయవరం రోడ్డు ప్రమాదం పై టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దిగ్భ్రాంతి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 26)

మార్కాపురం మండలం రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై యర్రగొండపాలెం టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో పలువురు ప్రయాణికులు మృత్యువాత పడటం బాధాకరమన్నారు. అనంతరం మార్కాపురం జిల్లా ఏరియా ఆసుపత్రి వెళ్ళి బాధితులను పరామర్శించి, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రమాద కారణాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ ఘటన బాధిత కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కూలి పనుల కోసం నిర్మల్ వెళ్లి హరికృష్ణ ట్రావెల్స్

### బస్సు ప్రమాదంలో మృతి చెందిన బండారు పద్మ



(షణ్ముఖ వెలుగు,కనిగిరి టౌన్,మార్చి 26)

బండారు పద్మ భర్త వెంకటరామయ్య బీసీ కాలనీ కనిగిరి పట్టణము కూలి పనులు చేసుకోవడానికి నిర్మల వెళ్ళినారు, పద్మకు ఒక అమ్మాయి ఒక అబ్బాయి పిల్లలు ఉన్నారు. పద్మ శ్రీరామనవమి పండగ సందర్భంగా కనిగిరికి వచ్చే క్రమంలో ఈ ప్రమాద సంఘటన జరిగింది. అమ్మమ్మ తిరుపతమ్మ, తాత తెలిపిన వివరాల ప్రకారం బండారు పద్మ ఇటీవల కాలంలో కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహిస్తున్న చేతి వృత్తి పని కుట్టు మిషన్ కుట్టడం నేర్చుకొని కుట్టు మిషన్ కూడా తీసుకున్నట్లు తెలిపారు.

# రాయవరం బస్సు ప్రమాదంలో సజీవ దహనమైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి


### రాష్ట్ర హోంమంత్రికి, రవాణా శాఖ మంత్రికి

### వినతి పత్రం అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 26)

మార్కాపురం పట్టణానికి కూత వేటు దూరంలో రాయవరం గ్రామంలో నూతన మెడికల్ కళాశాల నిర్మాణ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్ బస్, కంకర లోడ్ టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో బస్సు పూర్తిగా దహనం కావడంతో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ ఘటన తెలిసిన వెంటనే కాంగ్రెస్ నాయకులతో కలిసి దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడంతో పాటు, మృత్యువాత పడ్డ కుటుంబ సభ్యులను కలిసి సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మీడియాతో మాట్లాడుతూ కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాలకు చెందిన వలస కూలీలు తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కోసం వెళ్లి శుక్రవారం తమ తమ గ్రామాల్లో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఎంతో సంతోషంతో కుటుంబ సభ్యులతో కలిసి గ్రామాలకు తిరిగి వస్తుండగా ఇలాంటి ఘటన జరగటం బాధాకరమని ఆయన అన్నారు ఆ కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సైదా కోరారు. ఫిట్నెస్ లేని బస్సులను నడిపిన హరికృష్ణ ట్రావెల్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ తో కుమ్మక్కై రోడ్డు నిర్మాణం వంకలు ,టింకరలతో నిర్మించడానికి కారకులైన ఆర్ అండ్ బి అధికారులపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదంలో సజీవ దహనమైన 14 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, క్షతగాత్రులకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ఉన్నత వైద్య సౌకర్యాలు కల్పించాలని, హరికృష్ణ ట్రావెల్స్ బస్ పర్మిషన్ రద్దు చేయాలని, ఆర్అండ్బి అధికారుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేకేసి చైర్మన్, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు లకు తిరిగినేని వెంకట నరసయ్య, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ హోలీ, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఇమ్రాన్, అబ్దుల్లా, ఖాసీం, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.



## బస్సు ప్రమాద మృతులకు రూ.50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు పరిహారం ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)

మార్కాపురం వద్ద ట్రావెల్ బస్సు గురువారం తెల్లవారుజామున టిప్పర్ ను ఢీ కొట్టి తీవ్ర ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న 41 మందిలో 14 మంది అగ్నికి ఆహుతయ్యారు. ఈ ఘటన తెలిసిన వెంటనే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నేరుసుల వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు కేజీ మస్తాన్, ఉబ్బ వెంకటేశ్వర్లు ఒంగోలులోని రిమ్స్ కు వచ్చి గాయపడిన వారిని వారి బంధువులను పరామర్శించారు. తెలంగాణ ప్రాంతంలో బేల్దారి పనులు చేస్తూ శ్రీరామనవమి పండుగకు బయలుదేరి వచ్చేటువంటి వాళ్ళు ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నిన్ననే విజయవాడలో వలస కార్మికులు పనులకు వెళుతూ ప్రయాణాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని ఒక సదస్సులో చర్చించడం జరిగిందని, వలస కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎటువంటి చట్టం చేయట్లేదని వెంకటేశ్వర్లు అన్నారు. ఉన్న ఊర్లో పనులు దొరకక, పొట్ట చేత పట్టుకొని దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస పోతున్న కష్టజీవులు వారి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 లక్షల పరిహారం తీవ్ర గాయాలైన వారికి 25 లక్షల పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని, ఈ ఘటనలో బాధితులు అయిన వారి బిడ్డలందరికీ ప్రభుత్వం ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ట్రావెల్ బస్సుల నిర్వహణ పట్ల పర్యవేక్షణ తీవ్ర లోపాలు కనిపిస్తున్నాయని, ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాలు తెలుపుతున్నాయని అన్నారు. ఈ బస్సు కండిషన్ సరిగా లేదని తెలుస్తుందనీ, ఈ ప్రమాదానికి రెండు గంటల ముందు ఎర్రగొండపాలెం లో బస్సు ఆపి గంటపాటు రిపేరు చేసుకున్నట్లూ తెలుస్తుందన్నారు. జనవరి నెలలో ఈ బస్సు పై కండిషన్ సరిగా లేదని పెద్ద పెనాల్టీ కూడా వేసినట్లు ఉందన్నారు. ఈ బస్సులో లిప్రయాణికుల్లోనూ, మరణించిన వారిలోనూ అత్యధిక మంది కూలీలు, దళితులు ఉన్నారనీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..సరైన కండిషన్ లేని వాహనాలు నడుపుతున్న యాజమాన్యం మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ బస్సు ఓనర్ ని తక్షణమే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని చెప్పిన ఆయన డిమాండ్ చేశారు.

## కర్నూలు ఘటన మరువకముందే మార్కాపురంలో విషాదం

### నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుందా?

### బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### ఎమ్అర్పిఎస్ నాయకుల డిమాండ్

(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 26)



గురువారం తెల్లవారుజామున జరిగిన మార్కాపురం రాయవరం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని భాదితుల కుటుంబాలకు ప్రభుత్వం పరామర్శించి కుటుంబాలకు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ మార్కాపురం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అలాగే వాహన అధికారులు కూడా తనిఖీలు చేసి వాటి నాణ్యతను, కండిషన్ను పరిశీలించాలని కోరారు. వాహన సాంకేతిక లోపాలే ఈ ప్రమాదానికి కారణమని, తనిఖీలలో అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో జరిగిన కర్నూలు ప్రమాదాన్ని కూడా ఉదాహరణగా చూపించారు. నాడు కర్నూలు ఘటన మరువకముందే ఇప్పుడు మార్కాపురం ఘటనలో ప్రాణాలు క్షణాల్లో గాలిలో కలిసిపోయాయి. సరైన శిక్షణ లేని డ్రైవర్లు, ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ఈ దారుణం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రైవేట్ ట్రావెల్స్పై కఠిన చర్యలు తీసుకోవాలని, నైపుణ్యం కలిగిన డ్రైవర్లతోనే వాహనాలు నడిపించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మందాటి పీటర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్, అధికార ప్రతినిధి దారివేముల రమేష్, గుర్రం రాణెమ్మ, లింగాల చిన్న గాలుబు, విహెచ్ పిఎస్ నాయకులు రాజారావు, మోషే, తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నిలకడగా క్షతగాత్రుల ఆరోగ్యం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్

### అధికారులతో సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 26)

మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బస్సు ప్రమాదంపై గురువారం రాత్రి ప్రకాశం, మార్కాపురం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు టి వెంకటేశ్వరు, డాక్టర్ టి వాణిశ్రీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పదాబవతి, డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఒంగోలు జీజీహెచ్ వైద్యులు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ఒంగోలు, మార్కాపురం సర్వజన అసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 28 మందిలో ముగ్గురు డిశ్చార్జి (ఒంగోలు జీజీహెచ్ నుంచి) అయ్యారని తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ అసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. వీరందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఉన్నత వైద్యాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. వైద్యుల సూచనలు అనుసరించి మాత్రమే క్షతగాత్రులను డిశ్చార్జి చేస్తున్నామని పేర్కొన్నారు ఉదయం 14 మందిని, సాయంత్రం మరో ఇద్దరిని మార్కాపురం జీజీహెచ్ నుంచి ఒంగోలు జీజీహెచ్ కు పంపించినట్లు వెల్లడించారు అందించిన చికిత్సతో నలుగురు పూర్తిగా కోలుకున్నారని ఒంగోలు జీజీహెచ్ వైద్యులు వెల్లడించారు. ఒకరికి 25% వరకు కాలిన గాయాలైనట్లు చెప్పారు. వేకువజామున ప్రమాద జరిగిన కాసేపటికే క్షతగాత్రులను 108 అంబులెన్సుల ద్వారా మార్కాపురం అసుపత్రికి తరలించి, అందించిన సత్వర చికిత్సతో క్షతగాత్రులు త్వరగా కోలుకోవడానికి వీలు ఏర్పడింది. ఎముకలు విరగడం, తల, కాళ్లు, చేతులకు గాయాలతో క్షతగాత్రులు అనుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు పలువురికి వెన్నుపూస (స్పైన్) దెబ్బతినడంతో అందుకు తగ్గ చికిత్స అందిస్తున్నామని మంత్రికి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధితులకు ఉన్నత వైద్యం అందించాలని, నిపుణుల సలహాలు సూచనలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు..మంత్రి శ్రీ సత్యకుమార్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు కూడా వైద్యులు, అధికారులతో శ్రీఎప్పటికప్పుడు క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ తగిన ఆదేశాలిచ్చారు.

**హుటాహుటిన మార్కాపురం జీజీహెచ్కు చేరుకున్న వైద్యులు**

ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అధికారులు మార్కాపురం అర్బన్, గజ్జలకొండ, తిప్పాయపాలెం, తర్లుపాడు, పెద్దారవీడు పీహెచ్సీల వైద్యులు, ఇతర సిబ్బందిని హుటాహుటిన మార్కాపురం జీజీహెచ్ కు పంపారు. దీనివల్ల సత్వరం క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు వీలు ఏర్పడింది. మరోపక్క న్యూరో, జనరల్ సర్జరీ, అర్థ, ఇతర వైద్యుల ద్వారా ఒంగోలు జీజీహెచ్లోని వారికి వైద్య సేవలు అందుతున్నాయి. మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం వాటిని మార్కాపురం జీజీహెచ్ లోని శవాగారంలో భద్రపరిచారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు జరిగాయి. మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపారు. అలాగే వారి రక్త సంబంధికుల నుంచి సేకరించిన నమూనాలను సైతం పరీక్షిస్తున్నారు ఈ రిపోర్టులకు అనుగుణంగా మృతదేహాలు అప్పగింత జరుగుతుంది గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు ఉన్నాయి, నమూనాల పరీక్షల ఫలితాల అనుసరించి తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

**ప్రమాదానికి కారణాలపై సమగ్ర విచారణ చేసి**
**బాధ్యులపై చర్యలు చేపట్టాలి**
**వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ,**
**మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కెపి నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి**







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం టౌన్, మార్చి 26)**

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి, కెపి నాగార్జునరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్–ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం పై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాదానికి గల కారణాల పై సమగ్ర విచారణ జరిపి బాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి ఘటనలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష రూపాయలు ఇస్తామని తెలిపారు.





# చికిత్స కోసం ఒంగోలుకు తరలింపు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 26)**

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన 13 మందిని మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. చికిత్స కోసం ఒంగోలు వచ్చిన క్షతగాత్రులను ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి పరామర్శించారు. బాధితులకు ధైర్యాన్ని నింపారు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా కల్పన కుమారి మాట్లాడుతూ, ఒంగోలు సర్వ జన ఆస్పత్రిలో 50 మంది వైద్యులు సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నామన్నారు. బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి పోస్ట్ మార్టం నిమిత్తం ఒంగోలు నుంచి ఫోరెన్సిక్ నిపుణలను పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడిన వారు మాట్లాడుతూ, తాము నిద్రలో ఉన్నామని ఏమి జరిగిందో తెలిసే లోపు బస్సు మంటల్లో ఉందన్నారు. తాము అద్దాలు పగులకొట్టుకుని బయటకు వచ్చామన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట సర్వజన ఆస్పత్రి సూపరింటిండెంట్ మాణిక్యరావు, డాక్టర్ లు,సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ 2026 పై విద్యార్థులకు అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 26)**

ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కనిగిరి మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్2026 భాగంగా గురువారం కనిగిరి పట్టణంలోని పీఎంశ్రీ ఎపి మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ పద్మ తులసి అధ్యక్షతన సింగల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే అనార్ధాలు తడి చెత్త పొడి చెత్త, పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తు చేశారు. కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వివరించడం జరిగినది. ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధం, వాటివలన అవగాహనా పై లేడ్ స్క్రీన్ పై వీడియో ప్రెజెంటేషన్ చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ తులసి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయాబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఎన్ జి ఓ ప్రతినిధి రమేష్ బాబు తడి, పొడి, హానికరమైన వ్యర్థాలు మరియు ఈ–వేస్ట్ చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు.ఏ రకమైన వ్యర్థాలను ఏ రంగు డబ్బాలో వేయాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించి అవగాహన కల్పించారు.అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది.ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగింది.మెప్మా సిబ్బంది హోమ్ కంపోస్టింగ్ గురించి అవగాహనా కల్పించడం జరిగినది.కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మోప్మా సిబ్బంది, ఎన్ జి ఓ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం నన్ను కలిచివేసింది యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 26)**

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. టిప్పర్– ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవున్ని కోరుకుంటున్నానని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు.

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 26)**

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ప్రమాదానికి గురైన బస్సును కనిగిరి మాజీ ఎమ్యెల్యే కదిరి బాబురావు పరిశీలించి ప్రమాధానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. జీవనోపాధి కోసం తెలంగాణ ప్రాంతానికి వెళ్లి బస్సు ప్రమాదంలో చనిపోవడం బాధాకరం అన్నారు.